స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి


మా అన్న
టి. బాలసుధాకర్ గారు
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ ఛైర్మన్‌గా
నియమితులైన శుభసందర్భముగా
మా హార్ధిక శుభాకాంక్షలు
టి. విజయప్రసాద్ B.Tech

# జమీన్‌రైతు

సంపుటి : 80 సంచిక : 8 20-2-2009 శుక్రవారం 20 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

కేర్
సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మరియు రిటైర్డ్ ఉద్యోగుల ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును తిరిగి పొందే (రీయింబర్స్‌మెంట్) సదుపాయం కలదు.
డా॥ అలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, MDS,
Asst. Professor Endodontics
పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300

**"నెల్లూరు మేయర్‌ను తొలగించకుంటే తన అన్న ఆత్మహత్య చేసుకొంటాడని, అదే జరిగితే తమ కుటుంబం మొత్తం రాజకీయాల నుంచి వైదొలగాలని కన్నీళ్లు పెట్టిన ఆనం రామనారాయణరెడ్డి"**

# వివేకాకు వాలెంటైన్స్ డే కానుక!

నెల్లూరు మేయర్ శ్రీమతి పులిమి శైలజను పదవి నుంచి తొలగిస్తూ 18తేది సాయంత్రం జిఓ విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆమె మీద నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, చాట్ల నరసింహారావు తదితర కార్పొరేటర్లు మోపిన 8 ఆరోపణలలో 4 నిర్ధారణ అయ్యాయి



కాబట్టి మేయర్‌ను పదవి నుంచి తొలగిస్తున్నామని పేర్కొన్నారు, ఆ ఉత్తర్వులో.

మేయర్ తొలగింపు కోసం గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కొంగ జపం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై హైకోర్టు, సుప్రీంకోర్టులలో కేసులు నడిచాయి. షోకాజ్ నోటీసు స్థాయిలో కోర్టు జోక్యం అనవసరమని, దానిపై ప్రభుత్వం చర్య తీసుకొన్నప్పుడు మాత్రమే న్యాయ పరిశీలన చేస్తామని రెండు కోర్టుల న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. తనపై చేసిన ఆరోపణలు, జరిగాయని చెప్తున్న విచారణలపై మేయర్‌కు అభ్యంతరాలు వున్నాయి కాబట్టి, వాటిని మరొకసారి పరిశీలించి నిర్ణయం తీసుకోమని ప్రభుత్వానికి సూచన చేసింది సుప్రీంకోర్టు. దీనిపై మునిసిపల్ కార్యదర్శి శ్రీమతి పుష్పా సుబ్రహ్మణ్యం సమగ్ర పరిశీలన చేసి, నిర్ణయం కోసం ముఖ్యమంత్రికి ఫైల్ పంపారు. 13తేది సాయంత్రం ముఖ్యమంత్రి ఆ ఫైలును ఆమోదించారు. ఆ ప్రక్కరోజు వాలెంటైన్స్ డే. మేయర్ పదవి నుంచి శ్రీమతి పులిమి శైలజను తొలగించమని ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఎందుకు, ఎవరి కోసం కోరుతున్నాడో నెల్లూరు ప్రజానీకానికంతటికీ తెలుసు. ముఖ్యమంత్రికి కూడా ఆయన ప్రేమ ఎవరి మీదో తెలుసు. తెలిసి కూడా 13తేది ఈ ఫైల్ మీద సంతకం పెట్టాడు అంటే, వివేకానందరెడ్డికి వాలెంటైన్స్ డే కానుకగా మేయర్ తొలగింపు ఉత్తర్వు ఇచ్చాడని అర్థం. ఐదు లక్షల మంది ప్రజల పౌరుల పాలనకు సంబంధించిన గౌరవనీయమైన పదవిని ప్రేమికుల దినోత్సవ కానుకగా మార్చడం ద్వారా ముఖ్యమంత్రి కూడా తన కుసంస్కారాన్ని బయట పెట్టుకొన్నాడు. రాజకీయాలలో ఇంతకంటే అధమస్థాయి వేరొకటి వుంటుందని భావించలేము.

అయితే మునిసిపల్ కార్యదర్శి శ్రీమతి పుష్పా సుబ్రహ్మణ్యం మాత్రం మేయర్ తొలగింపు నిర్ణయం తీసుకోవడానికి ఎంత మాత్రం ఇష్టపడలేదు. అది ఎందుకోసమో, ఎవరి కోసమో, ఆ

**కుసంస్కారాన్ని బయటపెట్టుకున్న ముఖ్యమంత్రి**

నీచమైన కార్యంలో తాను జోక్యం చేసుకొంటే తన పరువు మర్యాదలు కూడా ఎట్లా మంటకల్సి పోతాయో ఆమెకు బాగా తెలుసు. అందువల్ల ఆమె 13తేది నుంచి 17తేది వరకు ఫైల్ మీద ఏ చర్య తీసుకోలేదు. 18తేది ఉదయం నుంచి ఆమె ఉద్యోగానికి సెలవు పెట్టేశారు. పద్ధతి ప్రకారమైతే, ఆమె తిరిగి డ్యూటీలో చేరినంత వరకు ఈ ఫైలు పెండింగ్‌లో పెట్టాలి. అయితే అంతవరకు ఆగే ఓర్పు వివేకానందరెడ్డిలో లేదు. పుష్పా సుబ్రహ్మణ్యం సెలవు మీద వెళ్లిందనే వార్త వినగానే హతాశుడై పోయాడాయన. ఏదో పని మీద 17తేది సాయంత్రం మునిసిపల్ ఆఫీసుకు వెళ్లి వుండిన వివేకా, ఈ వార్త వినగానే, కమీషనర్ గదిలోకి వెళ్లి, తలుపులు వేసుకొని బిగ్గరగా ఏడ్చాడట. తీవ్రమైన నైరాశ్యానికి లోనైనాడట. ఆ ఒత్తిడి ఆయన తమ్ముడు, జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీద పడింది. అన్నదమ్ముల మధ్య ఏ సంభాషణ నడిచిందో మనకు తెలియదు.

కానీ 18తేది ఉదయం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రిని కలిసి, మేయర్ తొలగింపు జిఓ విడుదల చేయకుంటే మా అన్న ఆత్మహత్య చేసుకొని చనిపోతాడని బెదరిస్తున్నాడని, ఈ విషయంలో జరిగే ఆలస్యం వల్ల ఆయన తీవ్రమైన ఆవేదనకు లోనౌతున్నాడని, మీరు ఏదో ఒక రకంగా జిఓ ఇప్పించకుంటే మా అన్నను బ్రతికించుకోలేమని, అంత పరిస్థితి వస్తే మా కుటుంబం మొత్తం రాజకీయాల నుంచి వైదొలగ వస్తుందని ఆవేదనాభరితంగా చెప్పాడట. ఆ మాట చెప్పేటప్పుడు రామనారాయణరెడ్డి కళ్ల నుంచి ధారాపాతంగా నీళ్లు కారడం చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి మునిసిపల్ శాఖలోనే వున్న మరొక కార్యదర్శి డాక్టర్ సివిఎస్‌కె శర్మను పిలిపించి, ఆయన ద్వారా జిఓ విడుదల చేయించారు. ఎట్టకేలకు, దిట్ట చివరకు రామనారాయణరెడ్డి కన్నీటిధారతో మేయర్ పులిమి శైలజ పదవి తొలగింపనే పుణ్యకార్యం పూర్తయింది. వివేకానందరెడ్డి కోరిక తీరింది.



అయితే తనకే మాత్రం సంబంధంలేని ఫైల్ మీద క్షణాల వ్యవధిలో ఉత్తర్వులు ఇవ్వవల్సి రావడం వల్ల కాబోలు, సివిఎస్‌కె శర్మ ఆ జిఓను తప్పులు తడకగా తయారు చేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టులో కేసు నడిచింది, దానిపై సర్వోన్నత న్యాయ

కొరవ 18వ పేజీలో



# జిల్లాలో కాంగ్రెస్ దరఖాస్తుల ప్రహసనం

**మొత్తం 10 నియోజకవర్గాల్లో టిక్కెట్లకు 72 మంది కాంగ్రెస్‌వాదులు దరఖాస్తులు చేశారు. జనరల్ స్థానాల కంటే రిజర్వ్‌డ్ స్థానాలకు అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడం గనార్హం.**

నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల టిక్కెట్లకు 72 మంది కాంగ్రెస్‌వాదులు దరఖాస్తులు చేసుకొన్నారు. అన్నిటిలోకి అత్యధికంగా గూడూరుకు 22 మంది ఆశపడ్డారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఈ దరఖాస్తుల ప్రహసనం నడపడం కాంగ్రెస్‌కు ఒక అలవాటు. టిక్కెట్లు ఇచ్చే పెద్దలు ఈ దరఖాస్తుల ముఖం కూడా చూడరు. డిసిసి నుంచి, పిసిసికి వెళ్లి గాంధీభవన్ చెత్త బుట్టలో పడిపోతాయి అవి.

సిట్టింగ్ ఎమ్మెల్యేలు దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదు. కానీ ఎందువల్లనో ఆనం సోదరులిద్దరూ సాధారణ కార్యకర్తలతో పాటుగా అప్లికేషన్లు సమర్పించారు. తతిమా వారెవరూ ఆ జోలికి వెళ్లలేదు. ఆనం వివేకానందరెడ్డి నెల్లూరు టౌన్, రూరల్‌తో పాటుగా నెల్లూరు లోక్‌సభ స్థానానికి కూడా దరఖాస్తు ఇచ్చాడు. రామనారాయణరెడ్డి ఒక్క సర్వేపల్లికి మాత్రం దరఖాస్తు చేసుకొన్నాడు. ఈ దరఖాస్తులన్నిటిలోకి ప్రత్యేకంగా చెప్పుకోదగినది - జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డిది. ఆయనకింకా రెండున్నరేళ్ల పదవి వుంది దాన్ని వదలుకొని అసెంబ్లీకి పోటీ పడాలని ఆశపడుతున్నాడు. అది ఆనం వారికి ఇష్టం లేదని అర్థం చేసుకొని నేదురుమల్లి జనార్ధనరెడ్డి వద్దకు వచ్చి, ఆనం వారి మీద వంద పితూరీలు చెప్పి, నేను మీ మనిషిని అని నమ్మబలికి, ఆత్మకూరు టిక్కెట్ అడిగాడు. కానీ అదే ఆనం సోదరులు కన్నెర చేసేసరికి బిత్తరపోయి నేరుగా జనార్ధనరెడ్డికి పోటీగా లోక్‌సభకు దరఖాస్తు చేశాడు. గోవర్ధన్‌రెడ్డి రాజకీయాలలో పసికూన వంటివాడు. అప్పుడే ఇన్ని పిల్లి గంతులు వేయడం, ఎవరి మాట వారికి చెప్పి అందరి దగ్గర పలచన కావడం, విశ్వాసం లేనివాడనే నింద పైన వేసుకోవడం అవసరమా? వెంకటగిరిలో నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ మీద కూడా తమ అనుచరుడైన చెన్ను బాలకృష్ణారెడ్డిని పోటీకి పంపి, సవాల్ విసిరారు ఆనం సోదరులు.

మరొక చెప్పుకోదగిన దరఖాస్తు, తిరుపతి ఎమ్పీ చింతా మోహన్ తమ్ముడి సతీమణి శ్రీమతి చింతా సత్య విజయకుమారిది. గూడూరు అసెంబ్లీ టిక్కెట్ ఇస్తే ఐదు కోట్లు పార్టీకి, రెండు కోట్లు ఎన్నికల ఖర్చుకు ఇస్తానని ఆశ చూపిందట ఆమె. జనరల్ స్థానాల కంటే గూడూరు, సూళ్లూరుపేట రిజర్వ్‌డ్ స్థానాలకు అధిక సంఖ్యలో అప్లికేషన్లు రావడం గమనార్హం.

### తానెన్ని తప్పులు చేసినా...

# రాచమర్యాదలతో పట్టాభిషేకం చేస్తారన్న భ్రమలో సిఎం!

ఎన్నికలు దగ్గరపడే కొద్దీ రోజుకొకటిగా వెలువడుతున్న ముఖ్యమంత్రి కుటుంబీకుల అవినీతి కథనాలు కాంగ్రెస్‌వాదులను గత్తరపెడుతున్నాయి. ఎవరేమనుకొన్నా తన దారి తనది అన్న ధోరణిలో ముఖ్యమంత్రి నడిచిపోతున్నాడు. తన అవినీతిని జనం పట్టించుకోరని, ఎన్ని వేల కోట్లు తిన్నా వారికి సంబంధం లేదని, తాను అమలు చేసిన పథకాల వల్ల తమకు కల్గిన ప్రయోజనాలను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారని నమ్ముతున్నాడు ముఖ్యమంత్రి. అయితే ఈ వాదన కాంగ్రెస్‌వాదులకు రుచించడం లేదు. ప్రజలను అంత వెర్రి వాజమ్మలుగా జమకడితే, మాడు పగిలే చేదు అనుభవాలు తప్పవన్నది కాంగ్రెస్‌వాదుల భయం.

ఈ నాలుగున్నరేళ్లలో హిమాలయం స్థాయికి పెరిగిన వైఎస్ జగన్ ఆస్తుల విలువ, వేల కోట్ల రూపాయల నల్ల ధనాన్ని పెట్టుబడులుగా మార్చిన తీరు, అందుకోసం ఆయన స్థాపించుకొంటూ పోయిన కంపెనీల సంఖ్య, వాటి కోసం చట్టాలను అతిక్రమించిన స్థాయి చూసి రాజకీయవాదులందరూ గుండెలు బాదుకొంటున్నారు. వైఎస్ క్యాబినెట్‌లోని మంత్రులకే ఈ లెక్కలు వింటే కళ్లు పచ్చగా మారుతున్నాయి. అసూయతో కడుపు రగులుకపోతున్నది. తమకు వాటా ఇవ్వకుండా ఆయనొక్కడు ఇంత సొమ్ము ఆరగించి, అరిగించుకొన్నాడని ఆయాసపడి పోతున్నారు. కాంగ్రెస్ నేతలు. ప్రతిపక్షాలు ఇప్పటికే ఈ నిలువు దోపిడీ భారతాన్ని రాష్ట్రపతి వరకు తీసుకవెళ్లాయి. రేపు ఏ కారణం చేతనైనా వీటిపై విచారణ జరిపితే ఎందరికి శ్రీకృష్ణ జన్మస్థానం ప్రాప్తిస్తుందో అన్నది వీరి భయం. దిగ్భ్రాంతిగొలిపే ఈ అవినీతి మాయాజాలాన్ని ప్రజలు పట్టించుకోరన్న దురభిప్రాయంలో ముఖ్యమంత్రి వుండడం వారిని మరింత కలత పెడుతున్నది.

జయలలిత, లల్లూప్రసాద్ యాదవ్, సుఖరాం వంటి జగత్ప్రసిద్ధ అవినీతి సామ్రాట్టులను మించిపోయిన వైఎస్ జగన్ వ్యవహారం రేపటి ఎన్నికలలో ప్రధాన అంశంగా చర్చకు వస్తుందన్నది ఎవరూ కాదనలేని నిజం. ఈ వార్తలేవీ తన సాక్షి పత్రికలో కనపడకుండా జాగ్రత్తపడుతున్నప్పటికీ, టివి ఛానళ్లు చూడకుండా ప్రజల కళ్లకు గంతలు కట్టడం సాధ్యమయ్యే పని కాదు కదా? ఆంధ్రజ్యోతి దినపత్రికకు ఎక్కడనుంచి ఆ సమాచారం అందుతుందో తెలియదుకానీ, తెల్లవారి ఆ పత్రిక తెరిచి చూస్తే, ఏదో ఒక కొత్త దోపిడీ కథనం గుండెలు అదరగొడుతున్నది. కానీ ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులు చాలా నింపాదిగా ఆ వార్తలు తమకు సంబంధించినవి కావన్నట్లు విస్మరిస్తున్నారు. ప్రజలు కూడా తమ వలెనే వాటిని పట్టించుకోరన్న భ్రమలో మునిగి తేలుతున్నారు.

**కుటుంబ అవినీతి కథనాలపై కలత లేదు**

అయితే ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు మాత్రం వీటి పట్ల చాలా ఆందోళనతో వున్నట్లు వినికిడి. కేంద్రంలో అధికారంలోకి రావాలంటే ఆంధ్ర నుంచి కనీసం 30 మంది ఎమ్పీలు వచ్చి తీరాలి. ఒకపక్క చిరంజీవి, మరొక పక్క మహాకూటమి, మూడవ పక్క ముఖ్యమంత్రి అవినీతి భారతం వారికి దిక్కుతోచని పరిస్థితి కల్పిస్తున్నది.

మరొకపక్క ఈ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రికి కోట్లాది రూపాయల ముడుపులు చెల్లించిన పారిశ్రామికవేత్తలు, అందుకు ప్రతిఫలంగా వారికి భూములు, గనులు, ఎస్ఇజడ్‌లు, పరిశ్రమలు, రాయితీలు, మినహాయింపులు ఇచ్చిన అధికారులు హడలి చస్తున్నారు. రాజశేఖరరెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఫర్వాలేదు; ఏ కారణం వల్లనైనా ప్రతిపక్షాలు గద్దె చేజిక్కించుకొంటే విచారణలు, దర్యాప్తులు, అరెస్టులు, ఆస్తుల స్వాధీనం వంటి వాటితో తమను వేధిస్తారన్న భావన వారికి నిద్ర పట్టకుండా చేస్తున్నది. ఏ ఫైల్ తెరచి చూసినా సిబిఐ వంటి విచారణ సంస్థలు తమ గొంతుకు వురి బిగించడం ఖాయమని గడగడ వణికి పోతున్నారు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పడిన జస్టిస్ విమదలాల్, జస్టిస్ షా, జస్టిస్ భార్గవ వంటి కమిషన్లు జ్ఞాపకానికి వస్తున్నాయి. రేపటి ఎన్నికలలో ఏ కారణం చేతనైనా వైఎస్ ఓటమికి గురైతే ఈ పరిస్థితి తప్పదని

తొరవ 18వ పేజీలో






# రెవిన్యూశాఖలో బదలీల ప్రకంపనలు!

**ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులతో తహశీల్దార్లకు స్థానచలనం.**

స్వంత జిల్లాలో మూడేళ్ల నుంచి పని చేస్తున్న తహశీల్దార్లను వేరే జిల్లాలకు బదలీ చేయాలని ఎన్నికల కమీషన్ జారీచేసిన ఉత్తర్వులు రెవిన్యూ శాఖలో ప్రకంపనలు రేపుతున్నాయి. నెల్లూరు జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడాలేనట్లుగా ఇటీవల తహశీల్దార్ల బదలీలు జరిగాయి. ఇవన్నీ రాజకీయ నాయకులు చెప్పినట్లు జరగడంతో విమర్శలు రేకెత్తాయి. ఈ బదలీల వ్యవహారం సర్దుమణిగిందన్న దశలో ఈ కొత్త ఉత్తర్వులు రావడంతో జిల్లాలో పనిచేసే తహశీల్దార్లకు కంటి మీద కునుకు లేదు. ఈ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో 38 మంది తహశీల్దార్లను ప్రకాశం, గుంటూరు జిల్లాలకు బదలీ చేయాలి. అక్కడ పనిచేసే తహశీల్దార్లు నెల్లూరు జిల్లాకు వస్తారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ లెక్కలప్రకారం ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి(బ్లాక్) ఒక తహశీల్దార్ వుంటారు. మన రాష్ట్రంలో మండల వ్యవస్థ అమలులో వుండడంతో నియోజక వర్గానికి ముగ్గురు, నలుగురు తహశీల్దార్లున్నారు. ఎన్నికల సమయంలో వీరే అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు. ఎన్నికల వ్యవహారంలో మంచి చెడ్డలన్నీ వీరివే. ఎన్నికల ముందు వీరిని బదలీ చేస్తే గందరగోళాలు నెలకొంటాయని రెవిన్యూ అసోసియేషన్ నేతలు చెబుతుంటే; వీరిని కొనసాగిస్తే అధికారపక్షానికి అనుకూలంగా విధులు నిర్వహిస్తారని ఎన్నికల కమీషన్ భావిస్తుంది. కమీషనర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రెవిన్యూ ఉద్యోగులు 16వ తేది నుంచి డ్యూటీలో నిరసన తెలియ చేస్తున్నారు. 20వ తేదిలోగా ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌పై వుంది. ఈ విషయమై ఏం జరుగుతుందోననేది వేచి చూడాల్సిందే!

# నంది అవార్డుల వేదికపై నెల్లూరీయుల నాట్యం!

14వ తేది హైదరాబాద్ లలిత కళాతోరణంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సినీ నంది అవార్డుల ప్రదానోత్సవ సభావేదికపై ఇద్దరు నెల్లూరీయులకు నాట్యం చేసే అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని వీరు చక్కగా వినియోగించుకొని ప్రేక్షకుల మన్ననలు పొందారు. తన నృత్యకౌశలంతో అందరినీ అబ్బురపర్చే నదియా నృత్యానికి చూడచక్కని స్పందన లభించింది. మాస్టర్ ఆదర్శ్ కూడా ఇదే వేదికపై మంచి నాట్యం చేశాడు. వీరిద్దరినీ రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొణతాల రామకృష్ణ, దాసరి నారాయణరావు సత్కరించారు.




**జన్మదిన శుభాకాంక్షలు**

మీదో రాజకీయ తొందులు
అందువల్లే రాజకీయ జీవనకల్లోలంలో
జలకమాడారు
పదవుల కల్హార మాలల్ని
మెడలో దాల్చారు
40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే వుంటూ
కార్యకర్తల్లో చైతన్యం... చరిత్ర సృష్టించారు
మీ చుట్టూ నెల్లూరు రాజకీయం నడుస్తుంది...
మీ వెంటే మేమంతా...

మీ






**ఈ శుభవేళ అందుకోండి... మా హార్దిక శుభాకాంక్షలు**



అసామాన్యమైన రాజకీయ చతురత
అనుపమానమైన సేవాజీవితం, అలుపన్నది ఎరుగని పోరాటపటిమ
అరుదైన పరిపాలనాదక్షత, కార్యశీలత
ఆభరణాలుగా కల్గిన అద్భుత నాయకుడు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

**శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి**

జన్మదిన శుభాకాంక్షలు.

20.02.2009



**పసల పెంచలయ్య**
మరియు కుటుంబ సభ్యులు
తుమ్మూరు, నాయుడుపేట,
నెల్లూరు జిల్లా.

# వృక్ష విలాపం!

కొండాపురం మండలం గానుగపెంట గ్రామం వద్ద వున్న సామాజిక అటవీప్రాంతం రోజు రోజుకు కనుమరుగౌతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అటవీ సంపదపై స్మగ్లర్ల కన్నుపడడంతో క్రమక్రమంగా ఈ ప్రాంతం తన రూపురేఖలు కోల్పోతున్నది. ఈ సామాజిక

## సామాజిక వనాన్ని నరికేస్తున్న స్మగ్లర్లు

వనంలోగల ఎర్రచందనం, మద్దిచెట్ల స్మగ్లింగ్ యదేచ్ఛగా సాగుతున్నా అరికట్టేందుకు అటవీఅధికారులు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో వృక్ష సంపద తరిగిపోతున్న దుస్థితి ఏర్పడింది. 1200 ఎకరాలకు పైగా విస్తరించి వున్న సామాజిక అటవీప్రాంతంలో నవక చెట్లతోపాటు, జామాయిల్, టేకు, మద్ది, ఎర్రచందనం చెట్లు వున్నాయి. 1991 నుంచి ఇప్పటి వరకు అడవిలోని కలపకు వేలం నిర్వహించ లేదు. నిబంధనల ప్రకారం వేలంపాట జరపాల్సి

తొరవ 18వ పేజీలో

# మద్యంపై సమర శంఖం!

మద్యం దుకాణాలపై సమరభేరి మ్రోగించేందుకు ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామానికి చెందిన మహిళలు నడుంబిగించారు. మద్యం మహమ్మారి కారణంగా చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలను, ఇళ్లు ఒళ్లుగుల్ల చేస్తున్న భర్తలను కాపాడుకొనేందుకు మహిళ

## గండిపాళెం మహిళల తెగువ

లందరూ ఏకతాటిపై మద్యానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. గ్రామంలో వున్న మద్యం దుకాణాన్ని, బెల్టు షాపులను మహిళలు మూయించి వేశారు. ఇంతటితో దీనిని వదలబోమని మద్యం వ్యాపారుల అంతు చూస్తామని మహిళలు నినదించారు. కూలీ చేసుకొని జీవించే తమ కుటుంబాలలో మద్యం కారణంగా చిచ్చు రేగుతున్నదని, పీకలదాకా మద్యం సేవించి వచ్చే భర్తలతో నిత్యం గొడవలు తలెత్తుతున్నాయని వాపోయారు. రోజువారి

తొరవ 18వ పేజీలో



హైదరాబాద్‌లో స్థిరపడ్డ వావిళ్లవాసి సిద్దారెడ్డి సుధాకర్‌రెడ్డి కుమారుడు ఎన్ఆర్ఐ హరీష్‌రెడ్డి, సుమనల వివాహం ఫిబ్రవరి 15తేది నెల్లూరు రంగనాయకులపేటలోని సోమిసెట్టి కళ్యాణ మండపంలో జరిగింది.

# కలువాయి ఎంఇఓ సామాన్యుడు కాడు!

కలువాయి ఎంఇఓ వైఖరి వివాదాస్పదమవుతోంది. ఈ అధికారికి కులపిచ్చి జాస్తి. మండలంలో పని చేసే టీచర్లంటే ఆయనకు లోకువ. ఏదైనా పనిబడి ఉపాధ్యాయులు ఎంఇఓ కార్యాలయానికి వెళ్తే నోటికొచ్చినట్లు తిట్టడం ఈయన నైజం. టీచర్లకు సంబంధించిన ఏ సమస్య పరిష్కరించాలన్నా నాకేటి లాభం అని ఎదురు ప్రశ్నిస్తాడట ఈ అధికారి. రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ ఫారాలు, ఇఎల్ ఎన్‌క్యాష్‌మెంట్, పిఎఫ్ ఫైనల్ పేమెంట్ ఫారాలు పై అధికారులకు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఫారాలు హైదరాబాద్ పంపను రెండువేల రూపాయల చొప్పున ఈయనకు లంచమిస్తేనే పని చేస్తాడు. టీచర్లు హాస్టల్ వార్డన్లుగా, మునిసిపల్ స్కూళ్లకు వెళ్లేందుకు విల్లింగ్,

## సకల కళాకోవిదుడు

రిలీవింగ్ లెటర్లు ఇవ్వను మూడువేల రూపాయల చొప్పున గుంజుతున్నాడు. గత మూడేళ్లుగా మండలంలోని స్కూళ్లకు కంటిన్‌జెన్సీ నిధులు వస్తున్నా రాలేదంటూ స్వాహాచేసిన ఘనుడీయన. ఆఫీసులో ప్రింటర్ కొనుగోలు చేయను ప్రభుత్వ నిధులొచ్చినా వాటిని స్వాహా చేసి స్కూల్‌కు 200 రూపాయల చొప్పున దండాడీ అధికారి. ఉపాధ్యాయుల అరియర్స్ చెల్లించాలన్నా, పిఆర్‌సి సమయంలో బిల్లులు క్లియర్ చేయను సైతం మామూళ్లను బహిరంగంగా తీసుకొన్నాడీ ఎంఇఓ. ఉపాధ్యాయ సంఘాల నాయకులను సైతం ఇతను డబ్బుతో కొనేశాడంటే ఆశ్చర్యపోక తప్పదు. మహిళా ఉపాధ్యాయులతో ఈ ఎంఇఓ వ్యవహరించే వైఖరి విమర్శలకు దారితీస్తోంది. ఇటీవల ఓ ఉపాధ్యాయుని సర్వీసు రిజిష్టరు ఇవ్వ

తొరవ 18వ పేజీలో



నెల్లూరు పొదలకూరురోడ్డులోని జడ్పీ హైస్కూల్‌లో పిల్లలకు విజయ దీపిక పుస్తకాలను పంపిణీ చేస్తున్న శాసనమండలి సభ్యుడు విరవు బాలసుబ్రహ్మణ్యం. ప్రక్కన నెల్లూరు ఎమ్మెల్యే వివేకా, జడ్పీ సిఇఓ రామిరెడ్డి, జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి.



బహిరంగ ధూమపానాన్ని నిషేధించాలని కోరుతూ నెల్లూరు గాంధీబొమ్మ వద్ద సిగరెట్ బొమ్మను దగ్ధం చేస్తున్న ఏఐవైఎఫ్ కార్యకర్తలు.

# ఆత్మకూరు రైతుల వెతలు!

అంగట్లో అన్నీ వున్నా అల్లుడినోట్లో శని అన్న చందంగా వుంది ఆయకట్టు రైతుల పరిస్థితి. సోమశిల ఉత్తరకాలువ ఆయకట్టు క్రింద ఆత్మకూరు నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్న రైతులకు నీటికష్టాలు ఎదురయ్యాయి. చెరువుల్లో రోజురోజుకూ నీరు అడుగంటడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమశిల జలాశయంలో సమృద్ధిగా నీరున్నా .... వైఫల్యాలు రైతులకు శాపంగా మారాయి. అష్టకష్టాలు పడి, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని సాగుచేసిన పంటలకు నీరందకపోవడంతో రైతులు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం. ఉత్తరకాలువ ద్వారా సోమశిల జలాలు చెరువులకు చేరడం ప్రశ్నా

## ప్రక్కనే సోమశిల - చివరి తడికి నీళ్లేవి?

ర్థకం కావడంతో ఆత్మకూరు, వాసిలి గ్రామాల రైతులు సిగపట్లు పడుతున్నారు. వాసిలి చెరువు క్రింద 2300 ఎకరాలు, ఆత్మకూరు చెరువుక్రింద 6500 ఎకరాల్లో వరి సాగవుతున్నది. ఆత్మకూరు చెరువుకు సోమశిల జలాలు

తొరవ 18వ పేజీలో

# కావలి కాలువల్లో నీరుపారదేమి?

కావలి చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని రైతాంగాన్ని నీటి కొరత, తెగుళ్ల కలవరపెడుతున్నాయి. అసలే తగిన నీరు అందక నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతులు పంటలకు పలురకాల తెగుళ్లు ఆశించడంతో క్రుంగిపోతున్నారు. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు చెరువుల్లో చేరిన నీరు అడుగంటుతోంది. బుడమగుంట, గౌరవరం, చౌదరిపాళెం, అన్నగారిపాళెం, ముంగమూరు, కోళ్లదిన్నె, తుమ్మలపెంట సప్లయ్ ఛానల్ క్రింద చివరి భూములకు నీరు అందని పరిస్థితి తలెత్తింది. పంటలను కాపాడుకోవడానికి రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఆయిల్ ఇంజన్లు, విద్యుత్ మోటార్లతో వాగులు, వంకల్లోని నీటిని తోడుకొంటున్నారు రైతాం

## ఎస్వీపాళెం సప్లైఛానల్ వద్దే సమస్య

గం. బుడమగుంట చెరువు క్రింద 400 ఎకరాల ఆయకట్టు వుంది. చౌదరిపాళెం ప్రాంతంలో షుమారు వెయ్యి ఎకరాల మెట్ట పంటలకు, మరో వెయ్యి ఎకరాల వరి పంటకు సాగునీరు అందదం లేదు. చిన్నకాక రిజర్వాయర్‌లో తగి

తొరవ 18వ పేజీలో




నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 22, 23 డివిజన్లలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేస్తున్న బిజెపి కార్యకర్తలు.



# ఈ దురాక్రమణేమిటి నగరాధ్యక్షా?

## కార్పొరేషన్ స్థలంలో చాట్ల కారు షెడ్డు!

ఆయన నెల్లూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డికి కుడి భుజం. అందరూ 'అయ్యోరు'గా పిలుచుకొనే పెద్ద మనిషి. ఆదర్శంగా వుండాల్సిన ఈ పెద్ద మనిషి నెల్లూరు మూలాపేటలో తన ఇంటి ముందున్న కార్పొరేషన్ స్థలాన్ని దర్జాగా ఆక్రమించారు. ఎవరైనా ఈ ఆక్రమణ చూసి ప్రశ్నిస్తారనే వెరపు కూడా లేకుండా రేకులషెడ్ వేసి మరీ తన కొత్త కారును పార్కింగ్ చేసుకొంటున్నాడు. ఈ నాయకుడు నెల్లూరు రూరల్ డిఎస్పీ కార్యాలయం ఎదుట అందంగా కట్టుకొన్న ఇల్లు కాస్త ఎత్తుగా కట్టారు. ఇంట్లోకి కారు పోవడం ఇబ్బంది అవడంతో ఈ దురాక్రమణకు పాల్పడ్డారు. ఈ ప్రాంతంలోనే ఈయన స్కూల్ నిర్మాణానికి కార్పొరేషన్ స్థలం కబ్జా చేసినా అడిగేవారే లేకుండా పోవడంతో తాజాగా ఈ కబ్జాకు పాల్పడినట్లున్నారు. జిల్లా అధికారులారా... నగరంలో సామాన్యుల దురాక్రమణలే మీ కళ్లకు కనబడుతాయా? ఇది కనపడలేదా? అధికారం అందరి మీద సమంగా ప్రదర్శించినవాడే వెన్నెముక వున్న అధికారి. మీకవి లేవనే దానికి ఈ దురాక్రమణ ఇంకో ఉదాహరణ.

### దరఖాస్తుల వెల్లువ!

15వ తేది నెల్లూరులో రెండు భిన్నమైన రంగాలకు సంబంధించిన వాటికి దరఖాస్తుల సమర్పణకు తుది గడువు కావడం విశేషం. ఉపాధ్యాయులుగా జీవితంలో స్థిరపడాలనుకొనే వారికి డిఎస్సీ దరఖాస్తులను అంద జేసేందుకు తుది గడువు కాగా, మరొకటి రాజకీయాలలో పదవులను ఆశించి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ టిక్కెట్లను ఆశించే వారికి దరఖాస్తులను అంద జేసేందుకు గడువు ఆదివారం కావడం చెప్పుకోతగ్గ అంశం. డిఎస్సీ దరఖాస్తుల స్వీకరణకు గత అరవై రోజులుగా మూలాపేట బాలికోన్నతపాఠశాలలో ప్రత్యేకకౌంటర్లు ఏర్పాటు చేశారు. 1262 పోస్టులకు గాను, మొత్తం 18,736 దరఖాస్తులు అందాయి. ఎస్‌జిటి 7,177, ఉర్దూ 182, స్కూలు అసిస్టెంట్ మ్యాథ్స్ పోస్టులకు 2,245, ఫిజిక్స్ 1496, బయాలాజికల్ సైన్సు 1845, సోషల్ స్టడీస్ 1625, ఇంగ్లీష్ 501, తెలుగు 641, హిందీ 825. భాషాపండితులకు సంబంధించి ఉర్దూ 36, తెలుగు 756, హిందీ పండిట్ గ్రేడ్-2 పోస్టులకు 1041, సంస్కృతానికి 28, పిఇటి 338 మంది దరఖాస్తు చేశారు. ఆదివారం నాడు చివరిరోజున పలువురి దరఖాస్తులు తిరస్కరించడంతో కన్నీళ్ల పర్యంతం అయ్యారు.

### కాంగ్రెస్ టిక్కెట్లకు అప్లికేషన్లు!

జిల్లాలో పది శాసనసభ స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని స్థానాలకు పలువురు ఆశావహులు తమ అభ్యర్థిత్వాలను పరిశీలించాలని దరఖాస్తు చేశారు. గూడూరు నుంచి 22 మంది, సూళ్లూరుపేట నుంచి 18, వెంకటగిరి నుంచి ముగ్గురు, నెల్లూరు నుంచి ఐదుగురు, నెల్లూరు రూరల్ నుంచి ఏడు మంది, ఉదయగిరి నుంచి ఇద్దరు, కావలి నుంచి ముగ్గురు, ఆత్మకూరు నుంచి నలుగురు, కోవూరు నుంచి ఐదు మంది దరఖాస్తు చేసుకొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి ఇద్దరు దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తులు భద్రపరచను డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి కొత్త సూట్‌కేస్ కొన్నారు. 17తేది వీటిని హైదరాబాద్ పంపారు.


# ఉత్తర క్రియలు



ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి
మంచితనం, మానవత్వం మూర్తీభవించిన
మా ఇంటి వెలుగు శ్రీ M.S.రాజు గారు
తేది 09.02.2009 సోమవారం
స్వర్గస్తులైనారు.వారి పవిత్ర ఆత్మకు శాంతిని
ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ....
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

-: కర్మ క్రతువులు :-
నిలుపు: తేది 20.02.2009 శుక్రవారం
ఎత్తురేవు: తేది 21.02.2009 శనివారం
సింహపురి పబ్లిక్ స్కూల్, పొదలకూరు రోడ్డులోని మా స్వగృహము నందు జరుగును. బంధు మిత్రులకు తెలియజేయడమైనది.

M.S. రాజుగారు
సింహపురి పబ్లిక్ స్కూల్
పొదలకూరురోడ్డు, నెల్లూరు.

కుమారుడు: చైతన్య
కుమార్తె: చందన అల్లుడు: డా॥ K.S రాజు M.D
చైతన్య క్లినిక్, గాంధీనగర్, నెల్లూరు.


# రంగడి సొత్తు స్వాహా!



నెల్లూరీయుల ఆరాధ్య దైవం రంగనాయకుల స్వామి సొత్తును కాపాడవలసిన దేవాదాయశాఖ అధికారులు, పాలకవర్గం ఒక పథకం ప్రకారం దాన్ని స్వాహా చేస్తున్నారు. తమ ఇళ్లలో పని చేస్తున్న మనుషులకు దేవస్థానం వుద్యోగులుగా జీతాలు ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశమయ్యింది. దేవాదాయ జాయింట్ కమీషనర్ ఎక్కువకాలం హైదరాబాద్‌లో గడుపుతుంటారు. ఆయన శ్రీమతి గారు నెల్లూరులోనే వుంటారు. ఆమెకు తోడుగా వుంటూ ఇంట్లో పనులు చేయను దేవస్థానంలో స్వీపరు రమణమ్మను జాయింట్ కమీషనర్ ఇంటికి పంపారు. ఆమె ఆ ఇంట్లో పనిచేసి దేవస్థానంలో జీతం తీసుకొంటుంది. తిరుపతిలో చదువుకొంటున్న జాయింట్ కమీషనర్ పిల్లల మంచి చెడ్డలు చూడను వీరయ్య అనే వ్యక్తిని పెట్టి అతను దేవస్థానంలో అటెండర్‌గా పనిచేస్తున్నట్లు జీతం ఇస్తున్నారు. ఈ విషయాలు తెలుసుకొన్న నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి తన ఇంట్లో పనిచేస్తున్న కె.ధనుంజయ, ఇ.ఏడుకొండలు, హైదరాబాద్‌లో తన కారు డ్రైవ

### అందరూ పెద్ద మనుషులే!

రుతో కలిపి ముగ్గురినీ దేవస్థానంలో అటెండర్లు అని వ్రాయించి ఇక్కడే జీతాలు ఇప్పిస్తున్నారు. అందరూ రంగడి బొక్కసానికి చిల్లుపెట్టగా లేనిది తానెందుకు ఈ పని చేయకూడదను కున్నాడో ఏమో దేవస్థానం ఛైర్మన్

తరువాయి 18వ పేజీలో

# అటకపై 'ఈ' అటెండెన్స్!



కలెక్టరేట్‌లో మూలనపడేసిన 'ఈ' అటెండెన్స్ పరికరం.

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే వుద్యోగులు ఆలస్యంగా విధులకు హాజరు కావడం, త్వరగా ఇళ్లకు వెళ్లిపోవడం సర్వసాధారణం. ఈ అపప్రధను తొలగించడంతోపాటు అన్ని శాఖలకు ఆదర్శంగా వుండాలన్న సదుద్దేశ్యంతో నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో కార్పొరేట్ స్థాయిలో 'ఈ' అటెండెన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పటి కలెక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ మిగతా శాఖలు మనల్ని చూసి నేర్చుకొనే స్థాయికి ఎదుగుదామన్నారు. లక్షల రూపాయలు వ్యయపర్చి పరికరం కొని, దీన్ని కంప్యూటర్‌కు అనుసంధానించారు. దీనికోసం కలెక్టరేట్‌లో పని చేస్తున్న వుద్యోగుల కంటిపాపలు ముందుగానే ఫీడ్ చేశారు. ఈ పరికరం కచ్చితంగా డ్యూటీకి రాని వారికి ఇబ్బందిగా పరిణమించింది. సాయంత్రం ఇళ్లకు వెళ్లే వారి పరిస్థితీ అంతే. దీంతో ఈమధ్య ఆపరికరాన్ని తీసి అటకెక్కించారు. పాత తరహాలోనే అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకాలు ఇష్టమొచ్చిన సమయంలో వచ్చి పెడుతున్నారు. కలెక్టరేట్ లోనే పరిస్థితి ఇలా వుంటే మండల కేంద్రాలు ఎలావుంటాయన్నది ఊహించుకోవచ్చు.

### కలెక్టరేట్ ఉద్యోగుల ఘనత

# జన్మదిన శుభాకాంక్షలు



ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి

ఆప్యాయతలు అపారంగా వెదజల్లి

అందరి అరచేతుల్లో నిలచిన జాబిల్లి

## నేదురుమల్లి....

ప్రజా సమస్యలు తప్ప... లేదు రాజకీయం

ప్రజా సంక్షేమమే ప్రవచించే జనార్ధనీయం

తీసుకొనే ప్రతి నిర్ణయం సమర్ధనీయం

అశేష జనావళి నడుమ

వాకాడులో మీ జన్మదినం

మీ అభిమానులందరికీ ఆనందకరం.

**సిలికాన్ మైన్ ఓనర్స్ అసోసియేషన్**

చింతవరం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారు

# జన్మదిన శుభాకాంక్షలు



నెల్లూరు రాజకీయ గీతిక పై
ఎన్ని కొత్త ముఖాలొచ్చి వెళ్లినా
రాజకీయ సత్య దర్శనంలో
రాజర్షి మీరు...
ప్రచండ రాజకీయ తుఫానులను
కలిపేసుకొన్న మహా సముద్రం మీరు...
వసంతం... వసంతం కాదు
పూలు నిట్టూర్పులు విడిచే ఋతువు
రాజకీయ దుర్గమ పర్వత శ్రేణుల్లో
నడచి... ప్రజాభిమానంతో
లోక్‌సభ, రాజ్యసభ
శాసనసభ, శాసన మండలి
శిఖరస్కంధాలు అధిరోహించిన
'జన ప్రియులు' మీరు...

జన్మదిన శుభాకాంక్షలతో ...

మీ....

**వాకాటి నారాయణరెడ్డి**
డి.సి.సి.బి. అధ్యక్షుడు
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.



# జన్మదిన శుభాకాంక్షలు



రాజకీయ జీవితంలో అసమాన్యుడిగా ఎదిగినా
సామాన్యుల చెలి కాడిగానే మెలిగే నాయకుడు మీరు

కష్టాలెన్ని దండెత్తి వచ్చినా ధైర్యం కోల్పోని
ధీరోదాత్త నాయకుడు మీరు

జనం శ్రేయస్సే మీ ధ్యేయంగా
పరిశ్రమించే ప్రజానాయకులు మీరు

నమ్మిన పార్టీకి విధేయత
కార్యకర్తలకు చేయూత

అందుకే కాంగ్రెస్ పార్టీ
అభిమానులంతా మీ వెంటే వుంటారు
మీ ఆదేశాలను
శిరోధార్యంగా అమలు పరుస్తారు



**కొల్లి లక్ష్మీశ్రీధరరెడ్డి**

స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్, హైదరాబాదు

# సత్వగుణం కలవారంతా దేవతలే!

ఈ సృష్టిలో సత్వగుణంకలవారంతా దేవతలేనని, ఆ గుణమే హింసను నివారించగలదని వ్యాఖ్యాన వాచస్పతి, ఋషిపీఠం సనాతన ధర్మవేదిక వ్యవస్థాపకులు సామవేదం షణ్ముఖశర్మ ప్రవచించారు. 'వేదిక' ఆధ్వర్యంలో శ్రీదేవి వైభవ పురాణ ప్రవచన సప్తాహం నెల్లూరు సర్వోదయ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 15న ప్రారంభమైంది. శ్రీదేవి వైభవ పురాణాన్ని సామవేదం తనదైన శైలిలో ఆహూతులను ఆకట్టుకొనేలా నిర్వహించారు. మాఘ మాసంలో మహాశివరాత్రికి ముందు పంచేది అమ్మ అంటూ ఆ తల్లి యొక్క గొప్పదనాన్ని విశదీకరించారు. అన్నం పెట్టేటప్పుడు అన్నపూర్ణగా, విద్య నేర్పించేటప్పుడు సరస్వతిగా, ధనాన్ని, భోగ భాగ్యాలను అందించేటప్పుడు లక్ష్మీ దేవిగా, దండించే సమయంలో శక్తి స్వరూపిణి పార్వతిగా అమ్మలో ఆ దేవి






నెల్లూరు సర్వోదయ కాలేజిలో జరిగిన శ్రీదేవి వైభవ పురాణ ప్రవచన సప్తాహంలో పాల్గొన్న భక్తులు. ఇన్‌సెట్‌లో సామవేదం షణ్ముఖశర్మ

శ్రీదేవి వైభవ ప్రవచనాన్ని వినడం వలన ఒక మహాయజ్ఞం చేసినంత ఫలితం లభిస్తుందన్నారు. వేద, మంత్రశాస్త్ర పురాణాలలోనూ శ్రీదేవి వైభవాన్ని వర్ణించినట్లు తెలిపారు. వ్యాసమహర్షి మరింత చక్కగా దేవి పురాణాన్ని వర్ణించారన్నారు. కరుణ, వాత్సల్యం, ప్రేమను బహుముఖ రూపాలలో ప్రతిబింబిస్తుందని వర్ణించారు. అనేక రూపాలలో ఏక రూపాన్ని ఆరాధించడమే హిందూ మత ధర్మంగా తెలిపారు. తెలుగుభాష గొప్పదనం అమ్మ అనే పదం అని, ఆ పదంలోనే ఓంకార శబ్దం వుందన్నారు.

తొరవ 18వ పేజీలో



# జన్మదిన శుభాకాంక్షలు



పదవులతో పనిలేని నిస్వార్థసేవ

నీతివంతమైన రాజకీయాలకు నిలువుటద్దం

నిష్కల్మష ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం

మూర్తీభవించిన మానవత్వం

ప్రేమాభిమానాల ప్రతిరూపం

నమ్మిన ఒకే పార్టీ... కాంగ్రెస్

రాజ్యసభ, శాసనమండలి

శాసనసభ, లోక్‌సభల సభ్యునిగా

ఎన్నికైన అరుదైన నాయకులు

మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

## శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారికి

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



## వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

C.E.O

నారాయణ హాస్పిటల్స్, నెల్లూరు.



# జన్మదిన శుభాకాంక్షలు

కష్టాలెన్ని వచ్చినా కలత చెందని గుండె నిబ్బరం

వత్తిడులెన్ని వచ్చినా కదలికన్నది లేని పార్టీ విధేయత

పరాజయాలెన్ని ఎదురైనా అలుపన్నది ఎరుగని పట్టుదల

పదవిలో వున్నా లేకున్నా ప్రజల మనిషిగా మెలిగిన నేత

నిరాడంబరుడు, నిత్యకృషీవలుడు,సాహసం, కార్యదక్షతగల నాయకుడు

మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

**శ్రీ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి** గారికి

**జన్మదిన శుభాకాంక్షలు**



పొన్నబోయిన చెంచలబాబుయాదవ్
జిల్లా పరిషత్ మాజీ చైర్మన్



మందిపాటిప్రదీప్‌కుమార్‌రెడ్డి
జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్



ఉడతా వెంకట్రావ్ యాదవ్
పి.సి.సి సహాయ కార్యదర్శి



కనకట్ల రఘురామ్ ముదిరాజ్
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ కన్వీనర్



తిలారి బాలసుధాకర్
జిల్లాకాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ చైర్మన్

Registered : RN 1156 / 57 J/Nellore/008/09-11
20 ZAMINRYOT WEEKLY - NELLORE 20-02-2009

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆగ్రహం!

## పట్టించుకోని ముఖ్యమంత్రి

ఏ నియోజకవర్గానికి ఎవరు అభ్యర్థో చివరి నిముషం వరకు చెప్పేది లేదని ముఖ్యమంత్రి వైఎస్ అనుసరిస్తున్న మొండి వైఖరి కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నది. తెలుగుదేశం, ప్రజారాజ్యం, టిఆర్ఎస్ పార్టీలు వీలైనన్ని స్థానాలలో ఇప్పటికే తమ అభ్యర్థులను సూచన ప్రాయంగా తెలియచెప్పేశాయి. వారు నియోజకవర్గాలలో ఇల్లిల్లు తిరిగి ఓట్లు అడుగుతున్నారు. గ్రామస్థాయి నాయకులను మచ్చిక చేసుకొంటున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మాత్రం తమకు టిక్కెట్ వస్తుందో రాదో, వచ్చినా ఎక్కడ వస్తుందో అర్థంకాక నలిగి పోతున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వాలు ఆశించే వారిని కలవడానికి కూడా ఇష్టపడడం లేదు. ఇంటర్వ్యూలు ఇవ్వడం లేదు. తిరస్కారం ఎమ్మెల్యేలకు దుర్భరంగా వుంది. కానీ ఏమి చేయలేని దుర్గతి.

నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఏ నియోజకవర్గంలోనూ ఎవరికీ ఆధిక్యత లేని పరిస్థితి ఏర్పడి వుంది. పక్కనుండే వారి సహకారం లేనిదే ఏ పార్టీ అభ్యర్థి కూడా ప్రచారం చేసుకోలేని పరిస్థితి. తాము ఆశించే నియోజకవర్గాల నుంచి వెళ్లిపోయిన మండలాలను ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. పక్కనుండే వారు ఆ గ్రామాలకు వచ్చి ప్రచారం చేసుకొంటామంటే మాత్రం ఒప్పుకోవడం లేదు. మా టిక్కెట్ సంగతి తేలేవరకు ససేమిరా అని అడ్డం పడుతున్నారు. ఈ తరహా తగవులు రాష్ట్రవ్యాప్తంగా వున్నాయి. కొన్ని జిల్లాలలో కాంగ్రెస్‌వాదుల మధ్య శత్రుత్వానికి దారి తీస్తున్నాయి. టిక్కెట్ల సంగతి త్వరగా తేలిపోయి ఈ సమస్య పరిష్కరించుకోవాలన్నది అభ్యర్థుల కోరిక. ముఖ్యమంత్రి మాత్రం తొందర పడడం లేదు. ఇప్పుడే టిక్కెట్ల ప్రకటన చేస్తే, అవి రాని వారు వేరే పార్టీలకు వెళ్లిపోతారన్న భయం ఆయన్ను వేధిస్తున్నది. చివరి నిముషం వరకు వేచి చూసి, టిక్కెట్ రాని వారిని బుజ్జగించి, వారికి వేరే అవకాశం లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన. ఏ ఎమ్మెల్యే కూడా తన మాట జవదాటడన్న ధీమా ఒకప్రక్క అభ్యర్థి ఎవరైనా ఓటర్లు తన బొమ్మ చూసి ఓటు వేస్తారన్న ఆత్మవిశ్వాసం మరొకప్రక్క ముఖ్యమంత్రిని ఈ పోకడకు పురికొల్పుతున్నాయి. అయితే ఇది పార్టీకి తీవ్రనష్టమని, నామినేషన్ తర్వాత ప్రచారం మొదలు పెట్టుకోవాల్సిన దుర్గతి పడితే తాము గెలవడం జరిగేపని కాదని అభ్యర్థులు మొత్తుకొంటున్నారు. కానీ వారి రోదన వినిపించుకొనేవారు లేరు. టిడిపి, టిఆర్ఎస్‌లు మాత్రం ఈ నెలాఖరులోపల ముప్పాతిక భాగం నియోజకవర్గాలకు అభ్యర్థుల నిర్ణయం పూర్తి చేసే సన్నాహాలలో వున్నాయి.







Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.